# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.27-12-2017.**

## పత్రికా ఖండన

### గౌరవనీయులైన సాక్షి దిన పత్రిక ఎడిటర్ గారికి !

ఉంగుటూరు మండలం, తేలప్రోలులో ఒక సంఘటనను ప్రాతిపధికగా తీసుకుని విజయవాడ పోలీసులు రాజకీయ వత్తిడుల కారణంగా ఏకపక్షంగా వ్యవహరిస్తూ, నిందితులకు వత్తాసు పలుకుతున్నట్లు సాక్షి దిన పత్రికలో ది.27.01.2018న ప్రచురించిన నిరాధారమైన మరియు అసత్య వార్తను ఖండిస్తూ, నిజానిజాలను మీ పత్రిక ద్వారా ప్రజలకు తెలియజేయాలని కోరుతున్నాము.

ది.25.01.018న తేలప్రోలులో జరిగిన సంఘటనకు సంబంధించి ఇరు పక్షాలకు చెందిన నేతలు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వగా, ఇరు పక్షాల ఫిర్యాదులను పరిగణలోకి తీసుకుని పారదర్శకంగా, నిష్పాక్షికంగా విచారించడం జరిగింది. విచారణలో జరిపిన అనంతరం చట్టప్రకారం కేసును నమోదు చేయడం జరిగింది. వివరాలలోకి వెళ్ళితే 25.01.2018న తేలప్రోలు గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకుని ఉన్నాయని సమాచారం అందిన వెంటనే ఉంగుటూరు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని అక్కడ పరిస్థితిని చక్కదిద్దడానికి ప్రయత్నం చేయడం జరిగింది. కాని అక్కడ గొడవ చేస్తున్న వర్గం పోలీసులు తమ విధులను నిర్వహించకుండా అడ్డుకున్నారు. అంతే కాకుండా సమస్యను మరింత జఠిలం చేసి, శాంతి భద్రతలకు, సామాన్య ప్రజా జీవనానికి విఘాతం కలిగించి, చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకునే ప్రయత్నం చేశారు. జరుగుతున్న పరిణామాలను అంచనా వేసి, మరిన్ని పోలీసు బలగాలను అక్కడకు రప్పించి అక్కడ పరిస్థితులు తీవ్రరూపం దాల్చకుండా పోలీసులు చర్యలు తీసుకుని, సాధారణ పరిస్థితులు నెలకొల్పడం జరిగింది. ఈ సందర్భంగా పోలీసులకు ఇవ్వబడిని ఫిర్యాదు మరియు తమ విధులను ఆటకం కలిగించారని పోలీసు సిబ్బంది ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, గొడవలు చేసిన వర్గం వారిపై చట్ట ప్రకారం కేసు నమోదు చేయడం జరిగింది. గొడవకు కారణమైన వర్గం వారు తమనుతాము రక్షించుకునేందుకు ఒక ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. కానీ వారు ఫిర్యాదులో పేర్కొన్న అంశాలు నమ్మశక్యంగా లేక మరియు చట్టప్రకారం పట్టదగినవిగా లేవు. ఈ సందర్భంగా ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసేందుకు జరిగిన సంఘటనపై పూర్తి సమాచారంతో గౌ॥ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్‌కు సమాచారం అందించడం జరిగింది. న్యాయస్థానం నుండి వచ్చిన మార్గదర్శకాల ప్రకారం జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసి, చట్ట ప్రకారం వ్యవహరించడం జరుగుతుంది.

కావున మీ దిన ప్రతికలో పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించి, ఒక వర్గం వారికి వత్తాసు పలుకుతున్నారని ఆరోపిస్తూ ప్రచురించిన వార్త సత్యదూరం. అంతే కాకుండా ఈ కేసులో ఒక రాజకీయ నేత లేదా రాజకీయ వర్గాల నుండి ఎటువంటి వత్తిడి పోలీసులపై లేదు. పోలీసులు నిస్పక్షపాతంగా వ్యవహరించి విచారణ చేయడం జరిగింది. తేల ప్రోలులో సంఘటనపై సమాచారం అందిన వెంటనే అప్రమత్తమైన పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సాధరణ పరిస్థితులు నెలకొల్పడానికి ప్రయత్నించకపోతే, గొడవ చేసిన వర్గం వారు శాంతి భద్రతలకు విఘాతం కలిగించి సమస్య మరింత జఠిలమై చేయిదాటేది.

పోలీసులు ఎప్పుడూ అప్రమత్తంగా ఉంటూ, నిస్పక్షపాతంగా వ్యవహరిస్తూ బాదితులకు, బలహీనులకు మరియు నిస్సహాయులకు న్యాయం అందించేందుకు పోలీసు శాఖ ఎప్పుడూ కృషి చేస్తుంది. అంతే కాకుండా సమాజంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పడం పోలీసు శాఖ ప్రాధమిక విధి. అసాంఘిక మరియు అరాచక శక్తులు, ఏ రాజకీయ పక్షానికి చెందిన వారైనా, వర్గాల వారైనా, ప్రజల శాంతియుత జీవనానికి విఘాతం కలిగించే సందర్భాలు ఉత్తన్నమయితే పోలీసులు చట్ట ప్రకారం పటిష్టమైన చర్యలు చేపడుతుంది.

కావున ఇటువంటి సత్యదూర వార్తలు మరియు ధ్రువీకరించని విషయాలు ప్రచురించడం వల్ల ప్రజలలో ఒక విధమైన అభద్రతా భావం మరియు చెడు సంకేతాలు అంది శాంతిభద్రతలకు విఘాతం కలిగే అవకాశం ఉంది.

కాస్త ఓపికతో సంబంధిత అధికారుల ద్వారా వాస్తవాలను తెలుసుకుని వార్తను ప్రచురించి ఉంటే ప్రజలకు నిజాలు తెలుసుకునే అవకాశం ఉండేది. ఇటువంటి వాస్తవ దూరమైన వార్తలు పేరొందిన ప్రముఖ పత్రికలలో ప్రచురించడం దురదృష్టకరం.

**పోలీస్ కమీషనర్**
**విజయవాడ నగరం**

-- xx --